సాక్షి
బాపట్ల
ఆదివారం । 7 । జనవరి । 2024



సరిహద్దు వద్ద తనిఖీలు

దాచేపల్లి : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. పొందుగల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద డీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి తనిఖీలు జరిపారు.



రూ.2లక్షలు విరాళం

శావల్యాపురం: వినుకొండలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి కారుమంచికి చెందిన వుట్ల సుబ్బారావు కుటుంబసభ్యులు రూ.2,01,116 అందజేశారు.

చందన అలంకరణలో శ్రీవారు



సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వడ్డవల్లి శ్రీరామాలయం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారిని చందనంతో అలంకరించారు. ఆదివారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

గోదాదేవికి సారె సమర్పణ



తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రిపై నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా శనివారం గోదాదేవికి భక్తులు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటచార్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ధనుర్మాస మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. దానిలో భాగంగా శనివారం గోదాదేవికి భక్తులు సారె సమర్పించారని తెలిపారు. ఉదయం అమ్మవారికి అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని తెలియజేశారు.

జిల్లాలో 26 మంది ఎస్‌ఐల బదిలీలు

నగరంపాలెం: గుంటూరు జిల్లా పరిధిలోని 26 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ కె.ఆరిఫ్ హాఫీజ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్‌లో ఉన్న 11 మంది ఎస్‌ఐలకు కూడా పోస్టింగ్‌లు కల్పించారు.

నేడు తనికెళ్ల భరణికి జీవిత సాఫల్య పురస్కారం

అద్దంకి: పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ-2024 జీవిత సాఫల్య పురస్కారానికి నటుడు, కవి, సినీ, నాటక రచయిత, దర్శకుడు, నంది పురస్కార గ్రహీత తనికెళ్ల భరణిని ఎంపికచేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అద్దంకిలోని కామినేని కల్యాణ మండపంలో పురస్కార సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ట్రస్టు 2004లో ప్రారంభించి, లబ్ధప్రతిష్టులైన కవులు, కళాకారుల్ని సన్మానిస్తున్నామని తెలియజేశారు. పురస్కారం కింద రూ.20 వేలు, పట్టు వస్త్రాలను గ్రహీతకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా తిరుపతమ్మ మండల దీక్షలు ప్రారంభం



పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ఓం శ్రీఅమ్మయే శరణం తిరుపతాంబ.. ఓం శ్రీస్వామియే శరణం గోపయ్య.. అన్న శరణుఘోషతో ఆలయం మార్మోగింది. పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి మండల దీక్షల మాలధారణ కార్యక్రమం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ముందుగా ఆలయ వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, అధికారుల సమక్షంలో అర్చకులు మాల వేసుకుని దీక్షధారణను ప్రారంభించారు. వచ్చిన భక్తులకు మాలలు వేశారు. గత ఏడాది కంటే ఈసారి మొదటి రోజునే పెద్ద సంఖ్యలో స్వాములు మాలలు వేసుకోవడం విశేషం. మండల దీక్షల స్వీకరణకు ఈ నెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. రోజూ ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాలధారణ ఉంటుందని చెప్పారు. దీక్షాస్వాములకు ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన పాకల మాల్యాద్రి ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కాకాని అలేఖ్య, బెజవాడ శ్రీనివాసరావు, ఏఈవో తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

హ్యాట్సాఫ్.. భానుప్రసన్న

కరుడు కట్టిన 'ఖాకీవనం'లోకి అడుగుపెట్టడానికి చాలా మంది యువకులు వెనకడుగు వేస్తారు. కేసులు, కోర్టులు, నేరస్తులతో బెంబేలెత్తిపోతారు. అయితే, ఆత్మవిశ్వాసమే వెన్నుదన్నుగా, అకుంఠిత దీక్షతో భానుప్రసన్న ధైర్యంగా అడుగుపెడుతోంది. ఇటీవల వెలువడిన ఫలితాల్లో ర్యాంకు సాధించి పోలీసు డిపార్ట్‌మెంట్‌లో చేరాలన్న చిన్ననాటి కలను సాకారం చేసుకుంది.

- సామాన్య కుటుంబం నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపిక
- కెరీర్ కోసం సర్వస్వం త్యాగం
- అవమానాలు, అవరోధాలు, అడ్డంకులు అధిగమించి కల సాకారం
- యువతులకు స్ఫూర్తిదాయకం



ఎస్‌ఐగా ఎంపికైన శివరాత్రి భానుప్రసన్న

మార్టూరు: 'ఆడపిల్లవు నీవు ఎస్‌ఐ అవుతావా ? ఎందుకమ్మా పెళ్లి చేసుకుని హాయిగా కాపురం చేసుకోక !' అంటూ అయిన వారి హేళన మాటల్ని ఆమె చాలెంజ్‌గా తీసుకుంది. అనుకున్నది సాధించింది. విజయానికి అడ్డదారులు, దొడ్డిదారులు ఉండవని నిరూపించింది. అకుంఠిత దీక్ష, పట్టుదలలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని నేటి తరం యువతకు ఆదర్శంగా నిలిచింది బాపట్ల జిల్లా మార్టూరు మండలం జొన్నతాళి గ్రామానికి చెందిన శివరాత్రి భానుప్రసన్న. స్థానిక బీసీ కాలనీకి చెందిన శివరాత్రి శ్రీనివాసరావు, గంగమ్మ దంపతులు తమకున్న ఒకటిన్నర ఎకరా వ్యవసాయ భూమి సాగు చేసుకుంటూ చిన్నపాటి బడ్డీ కొట్టును నడుపుకుంటున్నారు. ఇద్దరు కుమార్తెలను చదివించుకున్నారు. పెద్ద కుమార్తె భాను ప్రసన్న జొన్నతాళి గ్రామంలోని ప్రభుత్వ యూపీ పాఠశాలలో ఏడో తరగతి వరకు చదివి, మార్టూరు కాకతీయ విద్యాసంస్థలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. తరువాత నర్సరావుపేట కృష్ణవేణి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నిమిత్తం చేరింది. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించాలనే చిన్ననాటి కల సాకారం కోసం ఇంజినీరింగ్‌లో ఉన్నప్పుడే కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. బీటెక్ పూర్తి చేశాక లక్ష్యాన్ని మరింత విస్తృత పరచుకుంది. ఎస్‌ఐ కావాలనే తలంపుతో ప్రయత్నాలు ప్రారంభించింది. పెళ్లి తన కెరీర్‌కు అడ్డంకిగా మారకూడదని భావించి తల్లిదండ్రులను ఒప్పించింది. చెల్లెలు కోమలికి ముందుగా వివాహం జరిపించింది భానుప్రసన్న. మగరాయుడులా ప్యాంటు, టీషర్టు వేసుకుని పోలీసు అవుతుందంటా అనే ఇరుగు పొరుగు వారి మాటల్ని ఆమె పట్టించుకోలేదు. కూతురుకు బాసటగా శ్రీనివాసరావు నిలిచాడు. ఆయన నమ్మకం, పట్టుదలను సాకారం చేస్తూ భానుప్రసన్న మొక్కవోని దీక్షతో ఎస్‌ఐ పోటీ పరీక్షలో విజయం సాధించింది. ఇటీవల వెలువడిన ఫలితాల్లో మెరుగైన ర్యాంకుతో ఉద్యోగం సాధించి తానేమిటో నిరూపించుకుంది. తమ గ్రామానికి చెందిన ఓ యువతి ఎస్‌ఐగా ఎంపిక కావడంపై గ్రామస్తులంతా ఇప్పుడు హర్షం వ్యక్తం చేస్తుడడం విశేషం.

ఎస్‌ఐతో సరిపెట్టుకోను



ఓ పల్లెటూరుకు చెందిన నేను ఎస్‌ఐగా ఎంపికయ్యే దాకా జరిగిన ప్రయాణంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉంది. ఈ తరం ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమీ ఉండబోదని ప్రయత్నపూర్వకంగా తెలుసుకున్నా. నిజాయతీ కలిగిన పోలీసు అధికారిగా పని చేస్తూ మహిళలు ఎదుర్కొనే సమస్యల నుంచి వారికి అండగా ఉంటా. వృత్తిపరంగా మరింతగా ఎదగడం కోసం ప్రస్తుతం కాకినాడలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నా. నా వెనుక సూటిపోటి మాటలు అన్నవారే నేడు అభినందిస్తుంటే ప్రస్తుతం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నా గ్రామానికీ, నా కుటుంబానికీ మంచి పేరు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తా.

– భాను ప్రసన్న

కలిసికట్టుగా గెలుపుబాట

- రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యం
- ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు
- ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిదే..
- రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ గెలుపునకు కృషియాలి



నగరంలో పింఛన్ నగదు అందజేస్తున్న ఎంపీ మోపిదేవి, సమన్వయకర్త డాక్టర్ గణేష్

నగరం: ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక భద్రత పింఛన్‌ను రూ.3వేలకు పెంచినట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2024లోనూ వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేపల్లె నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపిస్తాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని తెలిపారు. లబ్ధి పొందిన ప్రతి కుటుంబం సీఎంకు అండగా నిలబడుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. అనంతరం 196 నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, తహసీల్దార్ ఎం. ప్రమీల పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల దరఖాస్తుల విచారణ: కలెక్టర్

బాపట్ల అర్బన్: ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల్ని పారదర్శంగా విచారణ చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారుల్ని ఆదేశించారు. ఆయన శనివారం బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల అర్జీలను పరిశీలించారు. ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పుల కోసం వచ్చిన అర్జీల పరిష్కారం తదితర అంశాల గురించి అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో జి. రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, తహసీల్దారు సుధారాణి పాల్గొన్నారు.

ఫారం–7 దరఖాస్తుల పరిశీలన

కారంచేడు: ఇటీవల పర్చూరు నియోజకవర్గంలో దొంగ ఓట్ల కలకలం రేపుతోంది. ఈ క్రమంలో నమోదైన ఫారం–7 పై కలెక్టర్ రంజిత్‌బాషా శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్ని ఓట్లు ఉన్నాయి.. ఫారం–7లు ఎన్ని నమోదయ్యాయి.. వీటిలో సహజంగా ఉన్నవి ఎన్ని అనే విషయాలపై తహసీల్దారు ఎస్. వెంకటరత్నంతో చర్చించారు. రికార్డుల్ని పరిశీలించారు.

వి'నూతన' కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం

సెల్ఫీ విత్ టాపర్స్



టాపర్స్‌తో సెల్ఫీలు తీసుకుంటున్న ఉపాధ్యాయుడు

- విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేలా కార్యక్రమం
- ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయుల సెల్ఫీలు
- సామాజిక మాధ్యమాలలో ప్రచారం

చీరాల అర్బన్: ఆధునిక సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్ ఉపయోగం అంతా ఇంతా కాదు. 90 శాతం పనులన్నీ దాంతోనే అవుతున్నాయంటే అతిశయోక్తి కాదు. గత పదేళ్లుగా స్మార్ట్‌ఫోన్లలో సెల్ఫీ అనేది చరిత్ర సృష్టించింది. అభిమాన సినీ నటులు, క్రికెటర్లు, సెలబ్రిటీలు ఎక్కడైనా కనిపిస్తే వారితో ఓ సెల్ఫీ దిగాలనుకునేవారు ఎంతో మంది ఉంటారు. పేరుప్రఖ్యాతలు కలిగిన ప్రముఖుల్ని కలిశామనే తీపి గుర్తును పదికాలాల పాటు దాచుకోవడానికి సెల్ఫీలు ఉపయోగపడుతుంటాయి. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి ఆనందిస్తారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం



పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడంతో పాటు ఇతర విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు విద్యాశాఖ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. అదే సెల్ఫీ విత్ టాపర్స్. గురువులంటే ఎవరికైనా ఆదర్శమే. వారితో సెల్ఫీ తీసుకుంటే ఆ విద్యార్థుల ఆనందానికి అవధులుండవు. విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మనబడి నాడు-నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా సకల సౌకర్యాల్ని కల్పించి, దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేశారు. విద్యార్థులకు ఉత్సాహాన్ని, వారిలో పోటీతత్వాన్ని పెంచేలా నేడు వినూత్నంగా సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమాన్ని చేపట్టారు.

జిల్లాలో 1,00,199 మంది విద్యార్థులు

జిల్లాలో మొత్తం 25 మండలాలు ఉన్నాయి. వివిధ యాజమాన్యాల కింద 1094 ప్రాథమిక, 124 ప్రాథమికోన్నత, 213 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 1,00,199 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిందరిని 'సెల్ఫీ విత్ టాపర్స్' కార్యక్రమం ద్వారా ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కార్యక్రమం ద్వారా మెరుగైన మార్కులు వచ్చిన విద్యార్థులతో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు సెల్ఫీలు దిగి సామాజిక మాధ్యమాల్లో వారి ప్రతిభ గురించి ప్రచారం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

తోటి విద్యార్థుల్లో స్ఫూర్తి

సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమంలో ద్వారా కేవలం టాపర్స్‌ను ప్రోత్సహించడమే కాకుండా తోటి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతోంది. టాపర్ల స్థానంలో మనమెందుకు ఉండకూడదనే ఆలోచన మిగిలిన విద్యార్థుల్లో వచ్చే అవకాశముంది. రానున్న పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలనే పట్టుదల అందరిలో వచ్చేందుకు కార్యక్రమం ఎంతో తోడ్పడనుంది.

ఎఫ్‌ఏ-2 పరీక్షల నుంచే అమలు

సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమం ఎఫ్‌ఏ-2 పరీక్షల నుంచే అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. పరీక్షలకు సంబంధించిన సబ్జెక్టు టీచర్లు జవాబు పత్రాల్ని మూల్యాంకనం చేసి విద్యార్థులు సాధించిన మార్కుల్ని వెబ్‌పోర్టర్‌లో అప్‌లోడ్ చేశారు. ఇలా పాఠశాల స్థాయిలో ప్రతి తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల్ని గుర్తించి వారితో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సెల్ఫీలు దిగుతూ వారిని ప్రోత్సహిస్తున్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఆదేశాలందడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సెల్ఫీలు దిగి సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారు.

మంచి ఆలోచన

సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమం మంచి ఆలోచన. సర్కారు బడుల్లో విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించేందుకు ఇదొక చక్కని వేదిక. ఇందులో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు భాగస్వాములై విద్యార్థుల్ని ప్రోత్సహించాలి. ఎఫ్‌ఏ-2 పరీక్షలో కార్యక్రమాన్ని అమలు చేశాం. టాపర్స్‌కు దక్కుతున్న గౌరవం తమకు అందాలన్న కాంక్ష ఇతర విద్యార్థులోనూ కలగాలి. సర్కారు పాఠశాలల్లో విద్యాభివృద్ధి అందరికీ తెలుస్తుంది.

– పి.వి.జె. రామారావు, డీఈవో

మాతా, శిశు మరణాల తగ్గింపే లక్ష్యం

నూతన డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్ర విజయలక్ష్మి



గుంటూరు మెడికల్: మాతా శిశు వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి, మాతా శిశు మరణాల తగ్గింపే లక్ష్యంగా పనిచేస్తానని నూతనంగా డీఎం హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కొర్ర విజయ లక్ష్మి చెప్పారు. గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాల యంలో శనివారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ అమ ర్తలూరి శ్రావణ్‌బాబు వద్ద నుంచి రెగ్యులర్ డీఎం హెచ్‌ఓగా డాక్టర్ విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరిం చారు. డాక్టర్ శ్రావణ్‌బాబు గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఫుల్ అడిషనల్ చార్జ్ డీఎంహెచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నేడు ప్రభుత్వం రెగ్యులర్ డీఎం హెచ్‌ఓగా డాక్టర్ విజయలక్ష్మిని నియమించింది. ఈసందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఫేజ్–2లో భాగంగా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్‌లతో సమావే శమై టీం వర్క్‌గా పనిచేసి ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేం దుకు తనవంతు కృషి చేస్తానన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంద రికీ స్పెషాలిటీ వైద్య సేవలు ఇళ్ల వద్దే అందేలా చర్యలు చేపడతామన్నారు.

అవ్వా తాతలకు అండగా సీఎం జగన్



దివ్యాంగుడికి పింఛన్ మంజూరు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కరణం



సమావేశానికి హాజరైన ప్రజలు

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి
- వేటపాలెంలో అట్టహాసంగా పింఛన్ల పంపిణీ

వేటపాలెం: ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పింఛను సొమ్ము పెంచి అవ్వా తాతలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణం లో లబ్ధిదారులకు అట్టహాసంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో రూ. 3 వేలు పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటే నన్నారు. పెరిగిన పింఛన్‌తో అవ్వాతాతల మోములో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ. 3 వేలకు పెంచి నూతన సం వత్సరం అవ్వాతాతల మోముల్లో కాంతులు నింపారన్నారు. తమను తాము పోషించుకోలేని పేద వృద్ధుల జీవితాలకు వరం లాంటిదన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 66.34 లక్షల మందికి మంచి జరిగేలా పెన్షన్ ఒకటో తేదీన అం దిస్తున్నారని తెలిపారు. నూతనంగా 187 మంజూ రైన పింఛన్లతో కలిపి మండలంలో 11,014 మంది లబ్ధిదారులకు రూ.3.5 కోట్లు నేరుగా లబ్ధిదారుడి గడప వద్ద తెల్లవారు జామునే వలంటీర్లు అందిస్తు న్నారన్నారు. గతంలో పింఛను మంజూరు కావాలంటే పింఛనుదారుడు చనిపోతే వారి స్థానం లో కొత్తవారికి పింఛను ఇచ్చేవారన్నారు. అనం తరం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదా రులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే నేతాజీ, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బా రావు, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, జేసీఎస్ మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు జంగిలి వెం కటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు జంగిలి రామా రావు, అందే కృష్ణ, యూత్ అధ్యక్షుడు ఆవుల అశోక్, జనరల్ సెక్రటరీ పులి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, మహిళా అధ్యక్షు రాల సీతామహాలక్ష్మి, పృథ్వీ చంద్రమోహన్, పులి హరికృష్ణ, జిడుగు మస్తాన్, జమ్మి ప్రసాద్‌రెడ్డి, సాదు రాఘవ, వేటగిరి సంజీవరావు, ఎం పాపారావు, పులి సోమయ్య, గవిని వెంకట్రావు పాల్గొన్నారు.

అండగా ఉంటాం.. సమస్యలు పరిష్కరిస్తాం..

- అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి
- కొరిశపాడులో నూతన పింఛన్ల పంపిణీ



పింఛను సొమ్ము అందచేస్తున్న హనిమిరెడ్డి



పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ప్రజానీకం

మేదరమెట్ల: మీ బిడ్డగా అద్దంకి నియోజకవర్గంలో అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్క రిస్తానని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమ న్వయకర్త పానెం హనిమిరెడ్డి పేర్కొన్నారు. శని వారం మండల కేంద్రం కొరిశపాడులోని దండు రామకృష్ణారెడ్డి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన హనిమిరెడ్డి మాట్లాడుతూ తనను కుటుంబంలో ఒక బిడ్డగా చూడాలని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటి పరి ష్కారం కోసం తాను చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పింఛన్లు అందా లన్నా సంక్షేమ పథకాలు పొందాలన్నా దళారులకు లంచాలు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా ఎలాంటి సిఫార్సులు కానీ లంచాలు కానీ లేకుం డా ఉదయాన్నే పింఛను సొమ్ములను ఇంటివద్దకే అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే న్నారు. రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకా లను అందించాలంటే మళ్లీ మనం అందరం కలసి కట్టుగా పనిచేసి తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా నేను మీకు అండగా ఉంటానని ముందు ఒక మాట వెనుక ఒక మాట చెప్పడం తనకు అలవాటులేదన్నారు. రానున్న ఎన్నికల్లో మన మనందరం ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నియో జకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసేం దుకు కృషి చేద్దామని హనిమిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న వైఎ స్సార్, అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహా లకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. జెడ్పీటీసీ సభ్యురాలు టి.వెంకట రమణ, తహసీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు సర్పం చ్ విజయ కుమార్, నాయకులు దండు జయ ప్రకాష్ రెడ్డి, మంగళపూడి కోటిరెడ్డి, మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతిని ధులు గ్రామ నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మృతి



మృతి చెందిన మస్తాన్‌వలి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): విధి నిర్వహణలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వెల్ఫేర్ అసి స్టెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈఘటన సంతమాగు లూరు మండలంలో శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు మండలంలోని ఏల్చూరు సచివాలయం–2లో ఎస్‌కె మస్తా న్‌వలి (45) వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా ద్విచక్రవాహనంపై ఆవుల మంద గ్రామానికి వెళ్లి వస్తున్నాడు. ఈక్రమంలో వినుకొండ నుంచి నర సరావుపేట వెళ్తున్న ఆర్టీసీ బస్సు కామే పల్లి వద్ద మస్తాన్‌వలి బైక్‌ను ఢీకొని మృతి చెందాడు.

12 నుంచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

ఈపూరు: సంక్రాంతి పర్వదినాన్ని పుర స్కరించుకొని జాతీయస్థాయి కబడ్డీ పోటీలు మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ల గ్రామంలో ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. 32వ రైతు మిత్ర జాతీయస్థాయి కబడ్డీ ఓపెన్ టోర్న మెంట్‌కు రూ.7.50 లక్షల నగదు బహు మతులు ఉన్నట్లు పేర్కొన్నారు. పోటీలు డే అండ్ నైట్, ఓపెన్, నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో ఉంటాయని వారు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో క్షేత్రస్థాయి ప్రణాళిక

డీపీఎం వాణిశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం వాణిశ్రీ

చినగంజాం (పర్చూరు): ప్రకృతి వ్యవసాయ కార్యక్ర మాల రూపకల్పన అమలుకై క్షేత్రస్థాయిలో ప్రణాళిక రూపకల్పన తయారు చేయనున్నట్లు జెడ్పీఎస్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వి.వాణిశ్రీ అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రకృతి వ్యవ సాయ సిబ్బందితో 2024–25 ఆర్థిక సంవత్సర కార్యాచ రణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీపీఎం మాట్లాడుతూ ఈ ప్రణాళిక రూపొందించటం వల్ల రైతు లకు సిబ్బంది భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ పద్ధ తులు అమలు చేయడం సులభతరమవుతుందన్నారు. సిబ్బంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఎప్పటిక ప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రకృ తి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించిన ఇడు పులపాడు గ్రామానికి చెందిన సీహెచ్ శ్రీకాంత్ అనే రైతును సన్మానించారు. కార్యక్రమంలో ఏవో రామ్మోహ న్‌రెడ్డి, డీఎల్ఎంపీ మోహన్, ఎస్ఎఫ్ఏ శ్రీనివాసరావు, లక్ష్మీప్రసన్న, వరదానమ్మ, శ్రీవల్లి, మాస్టర్ ట్రైనర్ అప్పా రావు, ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మందలిస్తే మర్డర్ చేశాడు

- క్రిస్టియన్‌పాలెంలో హత్య
- నిద్రిస్తున్న వ్యక్తిపై రాడ్‌తో దాడి
- పనికి వెళ్లమన్నందుకు పెంచుకున్న కక్ష
- నిందితుడు అన్న కొడుకే



మృతుడు రేపూడి రాజు (ఫైల్)



రాజు మృతదేహం

నరసరావుపేటటౌన్: చెడు వ్యసనాలు మానుకొని పనికి వెళ్లాలని మందలించడంతో కక్ష పెంచుకొని సొంత బాబాయిని హత్య చేశాడు. ఈ సంఘటన పట్టణంలోని క్రిస్టియన్‌పాలెంలో శనివారం చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. క్రిస్టియ న్‌పాలెంకు చెందిన రేపూడి రాజు(55) అదే ప్రాంతంలో గేదెల వ్యాపారం చేస్తుంటాడు. మధ్యాహ్నం భోజనం చేసి ఇంటి వరండాలో నిద్రించాడు. భార్య కోటేశ్వరమ్మ ఇంటి లోపల నిద్రించింది. సుమారు 4 గంటల సమ యంలో ఆమె నిద్రలేచి చూడగా మంచంపై భర్త రాజు రక్తపు మడుగులో విగత జీవిగా పడిఉన్నాడు. సమా చారం అందుకున్న టూటౌన్ సీఐ భాస్కర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి మెడపై బలమైన గాయాలు ఉండటాన్ని గమనించారు. మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తర లించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడి అన్న కొడుకే నిందితుడు

పట్టపగలు నిద్రిస్తున్న రాజు హత్యకు గురికావడంపై విచారణ చేపట్టిన పోలీసులు కుటుంబ సభ్యులను అను మానించారు. వారిని విచారించారు. మృతుడి పెద్ద అన్న దేవదానం కుమారుడు కల్యాణ్ హత్య చేసినట్లు నిర్ధారిం చారు. కల్యాణ్ రాడ్‌బెండింగ్ పనులు చేస్తుండేవాడు. చెడు వ్యసనాలకు బానిసై కొన్ని నెలలుగా ఖాళీగా తిరుగు తున్నాడు. బాబాయి అయిన రాజు పలుమార్లు మంద లించాడు. దీంతో కక్ష పెంచుకున్న కల్యాణ్ గాఢనిద్రలో ఉన్న రాజు పై ఇనుప రాడ్ తో దాడి చేసి హత మార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది.

బోదవ్యాధి నిర్ధారణ పరీక్షలకు సహకరించండి

తెనాలిఅర్బన్: బోద వ్యాధి నిర్ధారణకు సంబంధించిన రక్తసేకరణ జరు గుతుందని ప్రజలందరూ సహకరించాలని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం సూచించారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఐతానగర్‌లో ఇంటింటికి రక్తసేకరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోద వ్యాధి నిర్ధారణకు రాత్రి సమయంలోనే రక్తాన్ని సేకరణ సేకరించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. అలా చేయడం వలన మానవరక్తంలో ఉన్న మైక్రో ఫైలేరియా క్రిమిని గుర్తించవచ్చని చెప్పారు. ఎవరికైనా బోదకాలు లక్షణాలు కనిపిస్తే మందులు వాడటం ద్వారా దానిని నిర్మూలించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, సీని యర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్ పాల్గొన్నారు.